


'నీట్' ర్యాంకర్ సత్యశ్రీకి సన్మానం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మాచర ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసించి నీట్ లో ఎంబిబిఎస్ సీటు సాధించిన పాఠశాల పూర్వపు విద్యార్థిని మేడిశెట్టి సత్యశ్రీ ని మంగళవారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం రమాదేవి పాఠశాల పిఎంసి కమిటీ అధ్యక్షురాలు అరిగెల జానకీదేవి తదితరులు ప్రసంగించారు. తొలిత జాతీయ పతాకాన్ని పిఎంసి అధ్యక్షురాలు జానకి దేవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసంశెట్టి సునీతా విష్ణుమూర్తి, కోరుమిల్లి ఎంపిటిసి సభ్యులు సుందర వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కరెడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సత్యశ్రీని సత్కరిస్తున్న దృశ్యం


అమలాపురం విద్యుత్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి


కాట్రేనికోన జెడ్‌పి ఉన్నతపాఠశాల్లో విద్యార్థినికి నగదు అందజేస్తున్న దృశ్యం


రావులపాలెంలో విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి

మువ్వన్నెల జెండా రెపరెపలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వివరాలు ఇవి..

అమలాపురం: దేశ స్వాతం త్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలను స్మరించు కోవడానికి ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం జరుగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివ జోగి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తొలుత గా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదుపరి పేరెంట్ కమాండర్ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు బలగాలు, ఎన్‌సిసి అభ్యర్థుల పేరేడ్ కవాతు గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. తదుపరి నిర్వహించిన 11 ప్రభుత్వ శాఖలు శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ సంస్థ శకటం ప్రథమ స్థానం లోనూ, డిఆర్‌డిఎ ద్వితీయ స్థానంలో నూ, ఉద్యాన శాఖ తతీయ స్థానం లోనూ నిలిచాయి. విధి నిర్వహణలో ఉద్యోగులు అందించిన విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలు బహూకరించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, ఎంఎల్‌సిలు ఐవి, బొమ్మి ఇశ్రాయెల్, ఎంఎల్‌ఎలు కొండేటి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమలాపురం విద్యుత్ నగర్ లో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మండపేట: మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక వైసిపి, టిడిపి, మున్సిపల్ కార్యాలయాల్లో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, చైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణిలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని మేడపాడు, ఇప్పనపాడు, ఏడిద సీతానగరం, ఏడిద, అర్తమూరు గ్రామ పంచాయతీలలో పట్టణంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ శారదా మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సొసైటీ, పంచాయతీ, కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.సూర్యారావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ప్రభుత్వ పాఠశాల వద్ద జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ మూర్తి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఒ ఎ.గజలక్ష్మి, మండల మహిళా కార్యాలయం వద్ద ఎపిఎం దుర్గాప్రసాద్, అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ చంటి జాతీయ పతాకాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రూబెన్ అన్నారు.కపిలేశ్వరపురం పాస్టర్స్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ వద్ద పాస్టర్స్ ఫెలో షిప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. **రామచంద్రపురం:** రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి అంబటి భవాని ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఒ సలట్ రాజు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 15 వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి కె.మాధవి దేవి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్. నాగేశ్వరరావు నాయక్ లు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులను సత్కరించారు. కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంపన నాగమణి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. శివల జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ తదితరులు చేతుల మీదుగా వివిధ క్రీడలను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు మెడల్స్ అందజేశారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు రివార్డులు అందజేశారు. తోటపేట గ్రామపంచాయతీ గాంధీ నగర్ లో జాతీయ జెండాను జెడ్‌పిటిసి సభ్యుడు మెర్ని డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేశారు. **ఐ.పోలవరం:** ఐ పోలవరం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్నిఎ దుర్లంక-రామాలయం పేట సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఝాన్సీ లక్ష్మి కుమారి,పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ సి హెచ్ రాజేష్ పతాకావిష్కరణ చేశారు. ఎంపిడిఒ డి.రాంబాబు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న 50మంది ఉద్యోగులకు ఉత్తమసేవా పురస్కారం ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా పాతఇంజరం హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో మార్కులు సాధించిన ఇళ్ల అనుశ్రీ రూ.3వేలు, ఎన్.తనుశ్రీ రూ.2వేలు, ఆర్.సంతోష్ కుమార్ రూ.వెయ్యి నగదును అందజేశారు. ఐ.పోలవరం హైస్కూల్ అభివృద్ధిలో 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావటం 8,9 తరగతి లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలను మార్కులు సాధించిన విద్యార్థులకు మెమెంటో అందించటం ప్రశంసనీయమని జెడ్ పి టి సి సభ్యులు ముదునూరి సతీష్ రాజు పేర్కొన్నారు. దాతల సాయంతో రూ.50వేల విలువైన బహుమతులు పదవ తరగతిలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు అందజేశారు. **ఉప్పలగుప్తం:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమనపల్లి పిహెచ్‌సిలోను, ఎస్.యానాం అమత్ సరోవర్ వద్ద ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జె. వెంకటేశ్వరి,ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కెఎస్ గౌరీ కుమారి లు జాతీయ జెండాలను ఎగురవేశారు. **అంబాజీపేట:** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, పోలీస్టేషన్ వద్ద ఎస్ఐ ఎ. చైతన్యకుమార్, తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగాతయారు, పిహెచ్‌సి వద్ద వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సొసైటీ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, అంబాజీపేట గంగలకుర్రు, పుల్లేటికుర్రు ముక్కామల, గంగలకుర్రు అగ్రహారం,తొండవరం జెడ్‌పి హైస్కూల్లో జెడ్‌పిఇసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి , ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు, హెచ్ఎంలు, ఎఎంసి వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో మండల పరిధి 16 పంచాయతీల వద్ద సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ చైర్మన్‌లు, జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **కాట్రేనికోన:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అన్ని ప్ర భు త్వ , ప్ర ై వే ట ు కార్యాలయాలు,సచివాలయాలు, పాఠశాలలు, బ్యాంకుల వద్ద మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడింది.కాట్రేనికోన జెడ్‌పి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు సందర్భంగా కీర్తి శేషులు మాజీ మంత్రివర్యులు సామాజిక విప్లవ యోధుడు, దళితనాయకుడు మోకా శ్రీవిష్ణుప్రసాద్ రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మోకా చంద్రనాగరత్నం పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన వారికి రూ.5 వేలు సాయాన్ని అందజేశారు. మండల వైసిపి కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, పాఠశాల హెడ్ మాస్టర్ యమ్.వెంకటేశ్వరరావు, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరావు, సొసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, మండల ప్రజా పరిషత్ వద్ద ఎంపిపి కుండా అన్నపూర్ణ, జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా, ఎంపిడిఒ నాతి బుజ్జి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ బి వై.కిరణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. **రాజోలు:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం రాజోలు మండలంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. రాజోలు న్యాయ స్థానాల సముదాయంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రమీలా రాణి,బార్ అసోసియేషన్ భవనంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సుధాకర్,రాజోలు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి. ముక్తేశ్వర రావు,పోలీసు సర్కిల్ కార్యాలయంలో సి.ఐ గోవింద రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. **రావులపాలెం:** రావులపాలెం మండలం గోపాలపురం సచివాలయం-1, రావులపాలెం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, రావులపాలెం బి.ఎస్.ఎన్. ఎల్. ఆఫీస్ ఎదురుగా గల మసీదు నందు, జిల్లా ప్రజాపరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల నందు ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రావులపాలెం జిల్లా ప్రజాపరిషత్ బాలికొన్నత పాఠశాలలో 2022-2023 విద్యాసంవత్సరంలో 10 వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించి జగనన్న ఆణిముత్యాలు సర్టిఫికెట్లు, నగదు బహుమతి అందచేశారు. **కొత్తపేట:** వాడపాలెం జెడ్‌పి హైస్కూల్ నందు టెన్త్‌లో అత్యధిక మార్పు సాధించిన నారపల్లి లోహిత, పిల్లా సత్యధనలక్ష్మి , సిద్దు సుబ్రహ్మణ్యం, కె..స్వప్న, బండారు సంజన దేవీలకు పలువురు అందజేసిన స్కాలర్షిప్ రూ.75వేలను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరరావు, గ్రామ సర్పంచ్ త్సామా ఆదినారాయణ మూర్తి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. **మామిడికుదురు** దీప్తి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మామిడికుదురు, నగరం సాయి దీప్తి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు దేశ నాయకులు, సైనికులు, పోలీసుల, వేశాధారణలు ఆకట్టుకున్నాయి. ఆక్సిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీప్తి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.


అమలాపురంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి రమేష్, కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితర ప్రముఖులు

ఉత్తమ సేవలకు అవార్డులు

ప్రజాశక్తి-యంత్రాంగం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పలువురు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం అవార్డులను మంత్రి జోగి రమేష్, జిల్లాకలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అందజేశారు.

మండపేట: మండపేట మండల తహశీల్దార్ టిఆర్. రాజేశ్వరరావు ఉత్తమ సేవా అవార్డును మంగళవారం అందుకున్నారు. అలాగే రెవెన్యూ శాఖ ఎంఎస్ఒ సుబ్బారాజు ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతకు రెవిన్యూ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. **ఆత్రేయపురం:** అత్యుత్తమ ఎంపిడిఒగా నాతీ బుజ్జి మంగళవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. **రామచంద్రపురం:** కె.గంగవరం తహశీల్దారు వైద్యనాథ్‌శర్మ ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్నారు. అదేవిధంగా రామచంద్రపురం ఎస్ఐ డి.సురేష్ బాబు, ఏరియా ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి గిరిజాల సుబ్రహ్మణ్యం. డిపిఆర్ఒ ఆలీ, ద్రాక్షారామ కోర్టు కానిస్టేబుల్ జానకిరామయ్య ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న వారిలో ఉన్నారు. **కపిలేశ్వరపురం:** ఉత్తమ సేవా ప్రతిభా అవార్డులను ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్, విఆర్ఒ ఎ. మల్లేష్‌లు అందుకున్నారు. **అమలాపురం:** అమలాపురం ఎండి.ఆలీ డివిజన్ పిఆర్ఒ జి.రాజు, ఫొటోగ్రాఫర్ లు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డిఐపిఆర్ఒ కార్యాలయం సిబ్బంది అవార్డు గ్రహీతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. **అంబాజీపేట:** పి.గన్నవరం సర్కిల్ అంబాజీపే సిఐ కార్యాలయంలో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న డి.నరేష్ ఉత్తమ సేవ పురస్కారాన్ని అందుకున్నారు.


ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఎంఎస్ఒ సుబ్బరాజు


ఉత్తమ సేవా అవార్డు అందుకున్న కె.గంగవరం తహశీల్దార్ వైద్యనాథ్‌శర్మ

ఆదిత్య పాఠశాల్లో ..

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక కామనగరవు ఆదిత్య పాఠశాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆర్థోపెడీషియన్ డా.కె.వి.రమణ కుమార్ కార్యక్రమానికి విచ్చేసి పతాక ఆవిష్కరణ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శతిరెడ్డి, ఆదిత్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ చలపతి రావు , స్కూల్ ప్రిన్సిపల్ రామ ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ సుధ, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దశ్యం


బండారులంకలో చిత్రలేఖన పోటీలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

బండారులంక గ్రామంలో బాలల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. బాలలంతా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ రూపాల్లో డ్రాయింగ్స్ వేసి వారి వారి ప్రతిభను చూపారు.. న్యాయదేవత ముందు కులమత బేధాలు లేకుండా అందరూ సమానమే, కాలుష్యం పెరగడంతో ప్రకతిలో పచ్చదనం తగ్గడం, జాతీయ నాయకులు తదితర సందేశాత్మక చిత్రాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు పాల్గొన్నారు.


బాలలు గీసిన చిత్రాలు

కార్టూ'నిజం'



సర్పంచ్‌కు పాముకాటు

ఆస్పత్రిలో చికిత్స

ప్రజాశక్తి-అంబాజీపేట

వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు (దొరబాబు) పాము కాటుకు గురయ్యారు. సోమవారం అమలాపురం వెళ్లి ఆగస్టు 15 సంబంధించి జాతీయ జెండా, వేడుకల మెటీరియల్ తీసుకుని రాత్రి పది గంటల సమయంలో ఇంటికి చేరుకోగా తాచుపాము ఇంటి మెట్ల వద్ద ఆయనను కాటు వేసిందన్నారు. అతని సోదరుని సహాయంతో అమలాపురం శ్రీనిధి హాస్పిటల్ కు సకాలంలో వెళ్లి చికిత్స తీసుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మంగళవారం ఉదయం ఆయన ఇంటి ఆవరణలో మళ్లీ పాము ప్రత్యక్షమవడంతో స్థానికులు కేశనపల్లికి చెందిన చెల్లుబోయిన జీవన కు సమాచారం ఇవ్వగా అతను వచ్చి పామును డబ్బాలో బంధించి తీసుకువెళ్లడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

నేడు చంద్రబాబు పర్యటన

మండపేటలో ట్రాఫిక్‌కు మళ్లింపు

ప్రజాశక్తి-మండపేట

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మండపేట పర్యటన సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా బుధవారం మధ్యాహ్నం 1 గంటల నుంచి రాత్రి 10 గంటలు వరకు 3,4 చక్రాల వాహనాలు మళ్లించనున్నారు. మండపేట పట్టణంలోకి రాకుండా రామచంద్రపురం వైపు నుంచి ఆలమూరు, రాజమహేంద్రవరం వెళ్లవలసిన వారు బైపాస్ రోడ్డు మీదగాను ఆలమూరు వైపు నుంచి రామచంద్రాపురం వెళ్ళవలసిన వారు బైపాస్ రోడ్డు మీదగా కపిలేశ్వరపురం వైపు నుంచి రామచంద్రాపురం, రాజమహేంద్రవరం వెళ్ళవలసిన వారు మారేడు బాకనుంచి పులగుర్త మీదుగా వెళ్లే విధంగా దారి మళ్లించామని ప్రజలు సహకరించాలని రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ కోరారు. రాయవరం వైపు నుంచి చంద్రబాబు నాయుడు సమావేశానికి మండపేట పట్టణంలోని కలవపువ్వు సెంటర్ కు వచ్చేవారు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న సూర్య కన్వెన్షన్ హాల్ వద్ద, అంగర, ఏడిద వైపు నుంచి మండపేటకు వచ్చేవారు ఏడిద రోడ్డులో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు పార్కింగ్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

17న రావులపాలెంలో బహిరంగ సభ

రావులపాలెం/కొత్తపేట: ఈనెల17 రావులపాలెంలో నారా చంద్రబాబు బహిరంగ సభ జరుగుతుందని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం రావులపాలెం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులకు చంద్రబాబు టూర్ షెడ్యూల్ ను వెల్లడించారు. కొత్తపేట నియోజకవర్గంలో 17వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలమూరు మండలం గుమ్మిలేరు నుంచి ప్రారంభమవుతుందన్నారు. రావులపాలెం మార్కెట్ సెంటర్లో 4 గంటల నుంచి సభ జరుగుతు ందన్నారు. సభానంతరం అమలాపురం బయలుదేరి వెళతారని బండారు సత్యానందరావు వెల్లడించారు.

సభా స్థలాన్ని పరిశీలించిన నేతలు

చంద్రబాబు రావులపాలెంలో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో ఆయన ప్రసంగించే ప్రాంతాన్ని టిడిపి నేతలు పరిశీలించారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తదితర నాయకులు ఏర్పాట్లు పరిశీలించారు.

వెంకన్న అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన నిర్వహించేందుకు మంగళవారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. బొమ్మూరుకు చెందిన కామిశెటి నరేష్ బాబు రమ్య శ్రీ దంపతులు రూ.1,01,166, విశాఖపట్టణం చెందిన యు రాజేంద్ర ప్రసాద్ వర్మ జానకి లక్ష్మి దంపతులు రూ.25 వేల, ఆత్రేయపురానికి చెందిన పి.జోగారావు,మణి దుర్గా భవాని దంపతులు రూ.10,116, వడలి ఎం. సత్యనారాయణ, ధనలక్ష్మి దంపతులు రూ.11, 416, ఆలమూరు మండలం చింతలూరు చెందిన ఎన్.శ్రీనివాస్, శ్రీజ్యోతి దంపతులు రూ.25 వేలు, సికింద్రాబాద్‌కు చెందిన శంకరరావు, శ్రీదేవి దంపతులు రూ.10వేలు, పెనుమంత్ర మండలం వెలగలేరుకు చెందిన వి. శ్రీనివాసరెడ్డి, స్వాతి దంపతులు రూ.10, 116 విరాళం అందజేశారు. దాతలకు స్వామివారి చిత్రపటలను చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజుకు అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధకు కృషి


నగరంలో మొక్కలు నాటుతున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-మామిడికుదురు:

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయసాధనకు యువత కృషి చేయాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నగరంలో జాతీయ పతాకం ఎగరవేశారు. నా భూమి - నా దేశం అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ప్రభుత్వ కార్యాయలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు. బాల బాలాజీ ఆలయం వద్ద సహాయ కమిషనర్ జి.మాధవి, చైర్మన్ చిట్టూరి రామకష్ణ, జాతీయ పతాకాలను ఎగురవేసి దేవస్థానం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బహుకరించారు.

నా భూమి - నా దేశం శిలాఫలకం ఆవిష్కరణ

ప్రజలలో దేశభక్తిని పెంపొందించుకొనేందుకు 'నా భూమి - నా దేశం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు లూటుకుర్రులో అమరవీరుల స్థూపం వద్ద, పిహెచ్‌సి వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. మామిడికుదురు పంచాయతీ ఎదుట సర్పంచ్ గౌస్ మొహిద్దిన్ అమరవీరుల నా భూమి-నా దేశం శిలాఫలకం ఆవిష్కరించి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మొక్క లు నాటారు.


మామిడికుదురులోశిలాఫలకంఆవిష్కరిస్తున్నసర్పంచ్

రాజోలు సిఐగా గోవిందరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు సిఐగా ఆర్.గోవింద రాజు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకు ముందు రాజోలు, సఖినేటిపల్లి ఎస్ఐ గా పనిచేశారు.ఇంతవరకూ ఇక్కడ పనిచేసిన శేఖర్ బాబు రెంజ్ విఆర్ కు వెళ్ళారు. నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన గోవింద రాజు కు సిబ్బంది స్వాగతం పలికారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని అన్నారు. నేరాల తీవ్రతను తగ్గించడానికి అన్ని వర్గాల సహాయ సహకారాలు తీసుకుంటానని ఆయన అన్నారు.

నేరాలు ఘోరాలు

సముద్రంలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సముద్రంలో స్నానానికి దిగి యువకుడు గల్లంతైన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం ఎస్.కొత్తపల్లి పంచాయతీ రాపులపు పేటకు చెందిన కొప్పాడి సతీష్ డిగ్రీ చదువుతున్నాడు. ఆగస్టు 15 సందర్భంగా తన స్నేహితులు 15 మందితో కలిసి మంగళవారం ఎస్.యానం బీచ్‌కు వెళ్లారు. అనంతరం సముద్రంలో స్నానానికి దిగిన సతీష్ అలల తాకిడికి స్నేహితులు కళ్ళెదుటే గల్లంతయ్యాడు. సంఘటన తెలుసుకున్న అమలాపురం రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, సిబ్బంది అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి అయినా సతీష్ ఆచూకీ లభ్యం కాలేదు. అతడి కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడులు


ప్రజాశక్తి-ఆత్రేయపురం

పేకాట శిబిరంపై మంగళవారం ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ర్యాలి గ్రామం కేశవ స్వామి గుడి సమీపంలోని లాడ్జిలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.22.390 వేల నగదు స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సామర్లకోటలో 1వ వార్డు ఏకగ్రీవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పరిధిలో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం పవర పేట వార్డుకు కోట లక్ష్మీదుర్గ ఏకగ్రీవంగా సింగిల్ నామినేషన్‌తో ఏకగ్రీవమయ్యారు. చంద్రంపాలెం నాలుగో వార్డుకు తలారి వెంకట సుబ్బారావు, తోట మణికంఠలు పోటీలో ఉండగా వేట్లపాలెం 14వ వార్డుకు కాదా రవి శేఖర్, బత్తిన ఏసుబాబు, బొబ్బరాడ రాజులు త్రిముఖ పోటీలో ఉన్నట్లు స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు పివిఆర్ మణిదీప్, జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 19న శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ పోలింగ్, 2 గంటల తరువాత కౌంటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.




విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక వత్సవాయి అగ్రో ఫుడ్స్ లోహిత బ్రాండ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని కె.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సభలో సంస్థ డిజిఎం జి.వెంకటరమణ, సుబ్రహ్మణ్యం ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో బహుమతులు సాధించిన కె.సాయి వీరేంద్ర(ప్రథమ), సిహెచ్.సాయి సూర్య(ద్వితీయ), పి.ఉదయ చంద్రిక (తతీయ), ఎన్.సందీప్, (ప్రత్యేక), అరవింద సాయి (ప్రత్యేక)ను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ భాస్కరమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రాజీవ్ గృహకల్ప కాలనీలో గుంపులుగాతిరుగుతున్న కుక్కలు

కుక్కల స్వైరవిహారం

బెంబేలెత్తిపోతున్న ప్రజలు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డు మీద నడవాలంటే భయపడిపోతున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ వాహనదారులు, పాదచారులను ముప్పతిప్పలు పెడుతున్నాయి. ద్విచక్రవాహనాల వెనుక పరిగెత్తి వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో వారిని తప్పించుకొనే నేపథ్యంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు వీధులలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. సుమారు 10 నుండి 20 కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ విద్యార్థులకు, బాటసారులపై దాడి చేస్తున్నాయి. గతంలో కుక్కల దాడిలో చిన్నారి ఒకరు ప్రాణాలు కోల్పోవడం, పలువురు వీటి దాడిలో గాయపడిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని కుక్కలు పిచ్చి పట్టి తిరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో ఇవి అరుస్తుండటంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించకుంటే వీటి దాడికి మరి కొంతమంది గాయపడటం ఖాయం అని వాపోతున్నారు. కనీసం కుక్కల సంతానోత్పత్తిని అరికట్టి, వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులు, అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మెట్టలో ఎండుతున్న వరి పొలాలు

ప్రజాశక్తి-కోటనందూరు

20 రోజుల నుంచి విస్తారంగా ఎండలు కాయడంతో వరి పొలాలు ఎండిపోయి బీటలు వారడంతో మెట్ట ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. జూన్, జూలై నెలలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల మండలంలో అల్లిపూడి, కాకరాపల్లి, గ్రామాలలో వరినట్లు వేశారు. మరో ఎనిమిది గ్రామాల్లో నారుమళ్ల వేయడానికి దుక్కులు దున్ని విత్తనాలు చల్లారు. మరికొన్నిచోట్ల దుక్కులు దున్నారు. బోర్ల సదుపాయం ఉన్న పల్లపు ప్రాంతాల్లో వరి నాట్లు వేశారు. ఆగస్టు మొదటి వారం నుంచి విస్తారంగా ఎండల కాయడం వల్ల ఆకుమళ్లు ఎండిపోయాయి, వరి నాట్లు వేసిన పంట పొలాలన్నీ బీటలు వారాయి. తొమ్మిదిండికి వరి పొలాలన్నీ ఎండిపోయాయి. దీనితో దిక్కుతోచని పరిస్థితుల్లో మెట్ట ప్రాంత రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే వరి విత్తనాలు క్రిమిసంహారక మందులు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. డీజిల్ ధరలు అధికంగా పెరిగిపోవడంతో ట్రాక్టర్‌తో దుక్కి దున్నడానికి ఒక్కొక్క గంటకు రూ.1100 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కక్క ఎకరానికి రూ.15000 వరకు పెట్టుబడి పెట్టామన్నారు. కష్టపడి పంటలను సాగు చేస్తున్నప్పటికీ వాతావరణం సహకరించకపోవడంతో వరి పంటలన్నీ ఎండిపోయి బీటలు వారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలోనే హంస పోతున్నట్లుగా తొలి దశలోనే పొలాలు ఎండిపోవడంతో ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



అల్లిపూడిలో ఎండిపోయి బీటలు వారిన వరి పొలం

విద్యార్థులకు పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి -కరప

కరప నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మి మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 1992-93లో నక్కా సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.లక్ష నిధిని బ్యాంక్‌లో డిపాజిట్ చేశారని, ఆ వడ్డీ, ఫ్రెండ్స్ సహకారంతో దాదాపు సంవత్సరానికి రూ.20,000 సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం వరకూ చింతా నారాయణ మూర్తి తన మాతృమూర్తి జ్ఞాపకార్థం పదో తరగతి 1, 2, 3, 4 నలుగురికి జ్ఞాపికలను బహూకరించారు. గురజనాపల్లిలో పబ్బినీడి పాపారావు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ శివరామకృష్ణ వారి తాతయ్య పేరు మీద మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రైజ్ మనీ అందజేశారు. మానవత్వం అధ్యక్షులు చక్కపల్లి ప్రభాకర్ ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు స్మార్ట్ బ్రాండ్ వాచ్‌లను ఉచితంగా అందజేశారు. మానవత్వం సలహాదారులు పబ్బినీడి సాంబ వారి తండ్రి పేరుమీద పబ్బినీడి వెంకటేశ్వరరావు మెమోరియల్ అవార్డు కింద ప్రైజ్ మనీ, మరొక సలహాదారులు పబ్బినీడి కనకరాజు ప్రైజ్ మనీని స్కూలు గ్రంథాలయ నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జ్యోతి, మద్దూరి సత్యలక్ష్మి, మాధవరపు ప్రసాద్, కూనపురెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పురస్కారాలు అందిస్తున్న జెడ్‌పిటిసి

బాలబాలాజీని దర్శించుకున్న నగరం ఎస్ఐ సురేష్

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్.సురేష్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేయగా సహాయ కమిషనర్ జి.మాధవి, ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఎస్ఐకు శ్వేత వస్త్రాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. అనంతరం ఎస్ఐ రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలసి బోన్సాయ్ మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్ఐసురేష్‌ను సత్కరించిన దృశ్యం

విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేత

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఆటల్లో ప్రతిభ చూపుతున్న ఉప్పాడ కొత్తపల్లి హైస్కూల్లో పేద విద్యార్థులకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీషర్ట్స్, షూస్ అందించారు. వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు పలువురికి టీ షర్టులు అందించగా వాకర్స్ క్లబ్ సభ్యులు టీ షర్టులు, షూస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ఆటలాడేందుకు మొక్కువ చూపుతున్న వారికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో దానియల్ అనే క్రీడాకారుడు తమ దృష్టికి తీసుకురావడంతో తమ వంతు సాయం అందించినట్టు చెప్పారు. ఎవరైనా పేద విద్యార్థులు ఉండి ఆటలు ఆడేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించే విధంగా వాకర్స్ క్లబ్ ముందుంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రి కావాలని తమ దృష్టికి తీసుకువస్తే వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు చోడిశెట్టి సతీష్, అధ్యక్షులు, కొవ్వూరి విజయ్, బంధన మణికంఠ, జగన్నాథం, బద్రి సానా నాగు పాల్గొన్నారు.



విద్యార్థులతో వాకర్స్ క్లబ్ సభ్యులు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం పేరూరు భీమభక్తునిపాలెం, పేరూరు పేట లలో సుమారు రూ. 3 లక్షల పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణడేవిడ్ మంగళ వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చోల్లంగి సబ్బురాం, దొంగ ఆంజనేయులు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




పేరూరులో శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ అరుణ

పల్లెల్లో పారిశుధ్య లోపం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. డ్రైనేజీల్లో ఖాళీ ప్రదేశాలలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండడంతో వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు ఉత్పత్తి లార్వా తయారవుతోంది. దీంతో దోమల బారిన పడి అనేకమంది రోగాల బారిన పడుతున్నారు ప్రతిశుక్రవారం వైద్య సిబ్బంది డ్రై డే కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడం పంచాయితీ పాలకులు గ్రామాలపై దృష్టి పెట్టకపోవడం పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు పంచాయతీలలో నిధులు లేకపోవడం వంటి సమస్యలు పట్టిపీడించడంతో ప్రజల రోగాల బారిన పడి రూ.వేలకు వేలు మూల్యం చెల్లించు కుంటున్నారు. గ్రామాల్లో ఉంటూ ఎప్పటికప్పుడు అంటురోగాలు ప్రబల కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ప్లాస్టిక్ గ్లాసుల్లో వృద్ధి చెందుతున్న లార్వా

మోడీ, జగన్‌లను సాగనంపాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్‌లను ఇంటికి సాగనంపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ అన్నారు. మోడీ, జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రాన్ని కాపాడండి , దేశాన్ని రక్షించండి అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 17న విశాఖలో బస్సుయాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. అమలాపురంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్ర రాష్ట్రంలో 26 జిల్లాల్లో పర్యటించి వచ్చే నెల 8న తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ బస్సు యాత్రను ఈనెల 17న విశాఖలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ ప్రారంభిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే ముగింపు సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 32 మంది ఆత్మబలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ పరిశ్రమపై ఉపాధి పొందుతున్నారన్నారు. గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను అదానీకి అమ్మడం ద్వారా విశాఖ ఉక్కు ముడి ఖనిజం రవాణా కాకుండా అడ్డుకొని విశాఖ ఉక్కు పరిశ్రమకు నష్టాలు చూపిస్తున్నారని ఆరోపించారు. విభజన హామీలైన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇచ్చిన హామీలను అటకెక్కించి రాష్ట్రానికి మోడీ తీరని నష్టం చేకూర్చారన్నారు. రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ కేంద్రాన్ని నిలదీయలేని అసమర్ధుడు అని ఎద్దేవా చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడారు. రాష్ట్రంలో దళితులు, మైనారిటీలు, ప్రతిపక్షాలపై దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిఒ 1 రద్దు పై రాష్ట్ర హైకోర్టు మొట్టికాయలు వేసినా వైసిపి పాలనలో మార్పు లేకపోవడం దారుణమన్నారు ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రాము అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో దేవా రాజేంద్రప్రసాద్, శీలం వెంకటేష్, నిమ్మకాయల శ్రీనివాస్, కె.రామకృష్ణ, రవికుమార్, చెల్లిబోయిన శ్రీనివాస్, వెంకటేష్ సత్తి రాజు జంపన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న అధికారులు

తపాలా శాఖలో 2023-ఎక్సలెన్స్ అవార్డులు

ప్రజాశక్తి-కాకినాడ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ డివిజనల్ ఎక్సెన్స్ అవార్డ్స్ 2022-2023 కార్యక్రమం స్థానిక సూర్య కళా మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ డివిజన్ అధికారి చుక్కా శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తపాలా శాఖలో అంకిత భావంతో పనిచేసే ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సాహం అందించేందుకు గాను ఈ అవార్డులు అందజేశామని చెప్పారు. పెరిగిన పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ఎన్ని వచ్చినా నేటికీ తపాలా శాఖ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదన్నారు. పోటీని తట్టుకుని ప్రజలకు ఇంకా దగ్గరయ్యేందుకు తపాలా శాఖ కొత్త కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తోందన్నారు. పోస్టల్ శాఖ కార్యకలాపాల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ పబ్లిక్ రిలేషన్ అధికారి మూర్తి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థులు

బడి, అంగన్‌వాడీ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో సుమారు 150 మందికి పైగా బడి ఈడు పిల్లలు ఉన్నారని, ఆ పిల్లలకు ప్రైమరీ, అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయాలని మంగళవారం రంగవల్లి నగర్‌లో ఎపి రైతు కూలీ సంఘం, పిడిఎస్‌యు ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఈ కాలనీలో నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో మౌలిక వసతులు డ్రైనేజీలు, రోడ్లు, కుళాయిలు ఏర్పాటు చేయాలని అనేకమార్లు ప్రభుత్వాధికారులకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, సోమరాజు, మహిళా సంఘం నాయకులు దేవి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.



బండారుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బుల్లియ్య

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కొత్తపేట ఇంచార్జ్ బండారు సత్యానందరావు ను అంబాజీపేట ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక అందజేసి స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌సి నాయకులు చిన్నం బాల విజయారావు, బండారు సత్తిబాబు, ధర్నాల రామకృష్ణ, వీరబాబు గల్లా అశోక్, మోకా శ్రీను, బండారుకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రధానోపాధ్యాయులకు విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విరాళం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అమలాపురం రూరల్ మండలం పేరూరు డిఎన్.శెట్టి, డివి.రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు మంగళవారం 1996-1997 బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరఫున ప్రధానోపాధ్యాయులు మట్టపర్తి పురుషోత్తం రాజు కు సెంట్రల్ సౌండింగ్ సిస్టం ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం అందించారు . ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ కడలి భాస్కర రావు, పేరూరు పంచాయతీ ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు దొంగ ఆంజనేయులు, దొమ్మేటి సుబ్రహ్మణ్యం, దొమ్మేటి శ్యామ్ ప్రకాష్, జల్లి శ్రీను,చెల్లుబోయిన రమేష్, దొమ్మేటి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు



వందనం చేస్తున్న మంత్రి లక్ష్మీనారాయణన్, ఎంఎల్ఎ అశోక్

యానాంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో స్వాతంత్ర్య దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పుదుచ్చేరి ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొన్నారు. యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. మంత్రి, ఎంఎల్ఎతో పాటు ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్‌పి రఘునాయగం శాంతి కపోతాలను, త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. పోలీసులు, హోమ్ గార్డులు, ఆయా పాఠశాలలకు చెందిన స్కౌట్ దళాలు భారీ కవాతు నిర్వహించాయి. పలు పాఠశాలలు విద్యార్థినులు వివిధ నృత్యాలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు ఆద్యంతం అందరినీ అలరించాయి. ఉత్తమ కవాతు, నృత్య ప్రదర్శనలకు మంత్రి, ఎంఎల్ఎ బహుమతులు, మెమెంటోలు అందచేశారు. ముందుగా మంత్రి లక్ష్మీ నారాయణన్ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. స్థానిక ప్రముఖులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఎల్ఎ గొల్లపల్లి ఆయన కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. లయన్స్ క్లబ్ పిల్లరాయ యానాం, నెహ్రూ యువ కేంద్ర, రీజెన్సీ పబ్లిక్ స్కూల్, శ్రీవేద, డ్రీమ్స్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హోం వ్యవస్థాపకులు, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తన అభిమానులతో కలిసి జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. యానాం ప్రధాన రహదారుల్లో ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మల్లాడి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

అప్పర్ డివిజనల్ క్లర్క్ (యూడీసీ) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ పుదుచ్చేరి సెక్రటేరియట్లోని మూడో అంతస్తులో ఉన్న కాన్ఫరెన్స్ హాలులో పరిశీలించనున్నట్లు డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ కార్యదర్శి వి.జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలు, ఎస్ఎస్‌సి, నివాస, కమ్యూనిటీ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు



మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక బాలయోగి స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవాలను తిలకించడానికి వచ్చిన ప్రజలకు, విద్యార్థులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభిమానులు మంగళవారం సుమారు 2 వేలు అమూల్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు .ఎండ వేడిమి ఎక్కువ ఉండడంతో దాహార్తిని తీర్చేందుకు బొండాడ సుబ్రహ్మణ్యం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.